# భారత సరవోన్నత న్యాయస్థానము

హీరా బై వెర్బై
వర్సెస్
గుజరాత్ రాష్ట్రము మరియు ఇతరులు
(క్రిమినల్ అప్పీల్ నెం.749 of 2010)
ఏప్రిల్ 9, 2010
**[శ్రీ పంచల్ మరియు శ్రీ సురీందీర్ సింగ్ నిజ్జర్, న్యాయమూర్తులు]**

నేర ప్రక్రియ స్మృతి, 1973

320(8) సెక్షన్ – నేరము రాజీనామా – సెక్షన్ 324 IPC ప్రకారము శిక్షించ దాగిన నేరము - విచారణ న్యాయస్థానము చేత నేర నిర్ధరణ మరియు ఆరు నెలల శిక్ష ని ధృవీకరించిన ఉన్నత న్యాయస్థానము – సర్వోన్నత న్యాయస్థానము నందు భాదితులు ప్రతివాదులుగా చేర్చ బడుట - కక్షిదారుల మద్య వివాదములు పరిష్కరింపబడి, బాదితులు నేరమును రాజీపడుటకు సుముకులై ప్రమాణ పత్రము దాఖలు చేయుట. – **నిర్వహణ:** 23-7-1965, ఏ రోజుననైతే నేరము జరిగిందో, ఆనాడు న్యాయ స్థానము యొక్క అనుమతి తో అట్టి నేరము రాజీ పడుటకు వీలైనది. 23-6-2206 నుండి అమలులోనికి వచ్చిన నేర ప్రక్రియ స్మృతి, 1973, సవరణ ప్రకారము 324 IPC ప్రకారము శిక్షింపబడే నేరము రాజీ పడుటకు వీలుకానిది – కానీ, ఇది ఇచ్చటి కేసుయొక్క వాస్తవాలకు వర్తించదూ – ప్రమాణ పత్రమునందు, బాదితులచే చెప్పబడిన వాస్తవములను మరియు పరిస్థితుల దృష్ట్యా , నేరమును రాజీపడుటకు అనుమతి ఇవ్వబడింది – క్రింది న్యాయస్థాముల తీర్పులు కొట్టివేయ బడినవి – సెక్షన్ 320(8) దృష్ట్యా నేరమును రాజీపడుట, ముదాయిలు నిర్ధోషులగా విడుదల చేయబడిన దానితో సమానముగా పరిగణించ బడుతుంది – భారతీయ శిక్ష స్మృతి, 1860 నందలి సెక్షన్ 324.

క్రిమినల్ అప్పీలేట్ అధికార పరిధి: క్రిమినల్ అప్పీల్ నెం.749/2010.

గుజరాత్ ఉన్నత న్యాయస్థానము, అహ్మదాబాద్ వారి క్రిమినల్ అప్పీల్ నెం.517/1994 లో క్రిమినల్ అప్పీల్ నెం.517/1994 మరియు క్రిమినల్

మిస్సిలీనియస్ పిటిషన్ నెం.12531/2006 నందు 14.9.2006 మరియు 9.11.206 నాడు ప్రకటించిన ఉత్తరువులు మరియు తీర్పు నుండి.

అప్పీలుదారుని కొరకు శ్రీ మీనాక్షి అరోరా.

ప్రతివాదుల కొరకు – శ్రీ హేమంతిక వహి; శ్రీ షామిక్ సంజన్వాలా; శ్రీ జెస్సై; శ్రీ అనురాగ్ శర్మ.

న్యాయస్థానము చే ఈ దిగివ తీర్పు ప్రకటించ బడింది.

ఉత్తర్వు

అనుమతి మంజూరు చేయబడింది.

ప్రస్తుత అప్పీలు నందు అప్పీలుదారుడు, విజ్ఞుడైన అదనపు శేషన్సు న్యాయమూర్తి, భవనాగర్ చేత సెషన్స్ కేసు No.131 of 1987 నందు ఏప్రిల్ 30, 1994 నా టి తీర్పు ప్రకారము సెక్షను 324 IPC ప్రకారము నేర నిర్ణయము చేయబడి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష మరియు Rs.250–00 జరిమానా విధించ బడినాడు, జంరిమాన చెల్లంచని పక్షములో పదిహేను రోజుల సాధారణ జైలు శిక్షవిధింబడినాడు, ఈ తీర్పుకు వ్యతిరెకముగా చేయబడిన అప్పీలు నందు గుజరాత్ ఉన్నత న్యాయస్థానము యొక్క ఒక ఏక సబ్య ధర్మాసనము క్రిమినల్ appeal No.517 of 1994 నందు సెప్టెంబర్ 14, 2006, నాటి తీర్పు ప్రకారము, సెషన్స్ న్యాయమూర్తి చేత విదించబడిన నేర నిర్ణయము మరియు శిక్షలను ధ్రువపరిచింది. క్రిమినల్ అప్పీలు No..517 of 1994 మరియు క్రిమినల్ Miscellaneous application No..12531 ప్రకారము, సెక్షన్ 324 IPC యొక్క నేరమును రాజీపడుటకు దాఖలు చేసిన దారకాస్తును గుజరాత్ ఉన్నత న్యాయస్థాను యొక్క ఏకసబ్య ధర్మార్మసనము తన తీర్పు తేదీ:నవెంబర్ 9, 2006 ద్వారా తిరస్కరించింది, అందువలన నాటి తీర్పును సవాలు చేస్తూ కూడా ఈ అప్పీలు దాఖలు చేయబడింది.

మేము విజ్ఞుడైన అప్పీలుదారుని యొక్క న్యాయవాదిని అలకించినాము.

ముద్రిత సమాచారము నుండి ఈ సంఘటమ జూలై, 1986 నాడు జరిగినదని స్పష్టమవుతున్నది. ఈ కేసు నందు, ఈ న్యాయస్థానము యొక్క జనవరి 29, 2010 నాటి

ఉత్తరువులను అనుసరించి ఫిరియాది మరియు గాయపడిన వారు, ప్రతివాదులుగా చేర్చబడి, వారు విజ్ఞుడైన న్యాయవాది చేత ప్రాతినిద్యము వహించ బడినారు. వారు, తమ మద్య గల వివాదములు, సంఘము నందలి పెద్దల జోక్యము వలన, పరిష్కరింప బదినవని వారు ప్రమాణ పత్రమును దకలు చేసినారు. వారు నేరమును రాజీపడుటకు కూడా ఇష్టమును తెలియ పరిచినరు. నేర ప్రక్రియ స్మృతి (సవరణ) చట్టము, 2005, జూన్ 23, 2006 నుండి అమలులోనికి వచ్చిన అనంతరము సెక్షను 324 IPC రాజీ రాయి పదరని నేరముగా పరిగణించబదు తున్నది. అయితే, సెక్షన్ 324 ఐపిసి నేరము జూలై 23, 1986, జరిగింది మరియు ఆ దినమున, అది న్యాయస్థానము యొక్క అనుమతి తో రాజీపడగలిగినదిగా వుంది. నేర ప్రక్రియ స్మృతి (సవరణ) చట్టము, 2005, ఈ కేసు నందలి వాస్తవములకు వర్తించనందువలన, సెక్షను 324 IPC యు క్క నేరము న్యాయస్థాన అnuమతితో రాజీపడ వచ్చును. ప్రతివాదులు 2 నుండి 4 ల యొక్క ఈ వివరణ. మరియు కేసు యొక్క వాస్తవములు మరియు పరిస్తితుల దృష్ట్యా వాస్తవ ఫిర్యాదు దారునికి మరియు గాయపడిన వారికి, నేరము రాజీపడుటకు అనుయాతి ఇవ్వబడినది.

అందువలన, ఈ అప్పీలు ఆమోదించబడింది. ఈ అప్పీలు నందు ప్రశ్నించబడిన రెండు తీర్పులు రద్దు చేయబడినవి. గాయపడిన-ఫిర్యాది మరియు గాయపడిన మరి ఇద్దరు సెక్షను 324 IPC ప్రకారము శిక్షింపబడే నేరమును రాజీపడుటకు అనుమతించ బడింది. నేర ప్రక్రియ స్మృతి చట్టము నందలి సెక్షన్ 320 యొక్క ఉప-సెక్షన్ (8) ప్రకారము, అప్పీలు దారుడు సెక్షన్ 324 IPC నేరమును, దేనిప్రకారము అయితే అతడు ముద్దాయిగా పరిగణింపబడినాడో దాని నుండి తాను నిర్దోషి అయినట్లు గా పరిగణింపబడుతాడు.

అప్పీలు అనుమతించబదింది.

అనువాదము చేయబడిన ఆంగ్ల పుటలు: 3
సంబందించియ తెలుగు పుటలు: 4
అనువాదకుడు: సత్యనారాయణ బివి.